అంతకు పూర్వం అరగంట నుంచి తనను వెచ్చని కిరణాలతో ఎదనుల్లాసం కలిగించిన ఉదయ సూర్యుడు, అప్పుడే కరకరా జానెడు పైకి సాగాడు. చలి పూర్తిగా తిరిగి పోయింది.



# మృత్యుంజయం!

## వీరాజీ

"ఒరేయ్! రండోయ్! మరి ఆ 'హంస' నడకలైతే ఎల్లాగా? త్వరగా యెక్కండి!" అంటూ తతిమ్మా తన బృందం కంటే మరి పాతిక అంగలు ముందున్న మృత్యుంజయం కేక వేశాడు తమ జట్టును.

"ఓహో! ఉండవోయ్! మహా బాధలు పడు తున్నావ్! యిదేమన్నా కొండనుకున్నావా అశోకవర్థన్ హాస్టల్ మెట్లను కున్నావో" శాస్త్రికి క్రింద తోటలోనికి వస్తున్న ఆఖరిదీ, అమ్మాయిలదీ అయిన బస్సు వంక ఓ చూపు పారేస్తూ కేక వేశాడు.

"అది గాదోయ్! హిల్లరీ! గుడ్డెద్దు చేలో పడ్డట్టు అలా ఎక్కిపోడమేనా? చుట్టూరావున్న ప్రకృతి రమణీయతను తిలకించడమనేది మన "అజెండా"లో వుందా?" అని నడుమునున్న బెల్టుతో రింగు నొకటి తప్పించుకుంటూ, తను ఆయాసంతో వెనకబడ్డతనాన్ని కప్పి పుచ్చు కునేందుకు కేక వేశాడు సూర్యం.

మృత్యుంజయం చతికిలబడ్డాడు క్రిందని. ఆఖరి బస్సు కూడా వచ్చేసింది. అందులో నుంచి నలభై ముగ్గురు.... అందరూ అమ్మా యిలే దిగారు. అందులో ఆకుపచ్చచీర కట్టు కున్న మాలతిని పోల్చేశాడు కూడా సూర్యం.

...ని మొదశే– అసలు కళింకోట తోటలో ...పగు పెడుతూనే మృత్యుంజయంతో పందెం ...సుకున్నాడుకదా! లేపోతే నిషేపంలా ...నిక్ అని వచ్చి.... అందులోనూ మాలతి ...కు నచ్చిన ఆకుపచ్చని (మాలతితో ఆమాట ...లో కూడా సూర్యం చెప్పలేదు.) చీరె ...్టుకుని, ఒక జెడ వేసుకుని, దాన్నిలా ముం ...వేసుకుంది కూడాను అంతలో "అయింది రా ...దెం?" అంటూ తమ బృందంలో నాలుగో ...డైన నళిని వెనక నుంచి ముందుకి నెట్టేడు ...ర్యాన్ని.

"వెధవది....నిషేపంలా 'వుప్మా' తిని, కాఫీ ...గి పేకాడుకోకా...." అంటున్నాడు ...ర్యం. కానిమధ్యలోనే నళినిఅందుకున్నాడు "...కుపచ్చ కోక" సంగతేకదూ? నీ బాధ? ...మాలతిని ప్రేమించినంత ఒట్టు అన్నావే '...త్యువు' గాడితో.... అదెలాగ? ముందు ... కొండ ఎక్కేయ్! ఆనక పచ్చకోక ...లతీ...." అప్పుడు "కింగ్ ఆర్థర్ నైట్" ...విజయధ్వజంతో మాలతి దగ్గరికి వెళ్లు" ...స్త్రి కూడా "అంతే" నన్నాడు.

...పొద్దున్న పిక్నిక్ కని కళింకోట తోటలో ...తూనే.... మృత్యుంజయం "కొండెక్కు తావురా?" అంటే సూర్యం—"ఓ! నీకంటే ముందే ఎక్కుతానని పందెం కట్టడం .... అది సాగి సాగి చివరికి మాలతి మీద. "ప్రేమా," "ఒట్టూ .... " పదంటే పదా" లోకి దిగడం అన్నీ జ్ఞాపకం చేశాడుకూడా నళిని.

"ఒరేయ్! వాడే అక్కడికి టెన్సింగ్ నార్కే అయినట్టు గగ్గోలు పెడుతున్నాడు పై నుంచి. మీరుకూడా త్వరగా రండోయ్" బూటులేసులు విడిపోతే, వాటిని కట్టుకుంటూ కేక లేశాడు రామానుజం.

"ఓకే."

అందరూ చకచకా కొండమీదికి ఎక్కేస్తు న్నారు. ముందు మృత్యుంజయం – వెనక వాళ్ళు తరుముకెడుతున్నారా అన్నట్లు ఎక్కే స్తున్నాడు. అప్పుడప్పుడే తిన్న వేడి వేడి ఉప్మా, కాఫీ - అడ్డేవారు, అడిగేవారు లేకపో వడం, చలి తగ్గుతున్న వాతావరణం .... యీ అయిదుగురికీ మాంచి హుషారుగా వుంది.

"ఒరేయ్! ఆ గుట్ట మీదకు గిరీవాళ్ళు యెక్కుతున్నా రోయ్!" మధ్యలో "ఒగర్పు" తీర్చుకుందికి ఆగిపోయి రామానుజం అరిచాడు.

"అరే! శశిరేఖ కాదూ?" అవతల మరో కొండగుట్టను యింకో బృందం హుషారు—

పై కెక్కుతున్నారు, అందులో ఆడపి లు కూడా వున్నారు. అది మెట్లున్న గుండి కొండ.

"బౌనురోయ్! బోటనీ శశిరేఖ .... గా! మనం కూడా అదే ఎక్కవలసింది." నా క్కుర్చుకున్నాడు మృత్యుంజయం.

"ఓస్! అదేం కొండోయ్? కొం ంటే యిదిగాని!" అంటూనే అవను దొరికింది గాని ఒక్క దూకున మృత్యుంజయాన్ని దాటి మరి పది అంగలు ఎక్కిపోయాడు సూర్యం.

పట్టుదల మధ్య, పంతాలమధ్య వాళ్ల మరి క్రింది సంగతి పట్టించుకోలేదు. సూ ్యడు కూడా మరీ మంచివాడుగాలేదు. తో లో విడిసిన పిక్‌నిక్ బృందం సందడి దు మై పోయింది. కళ్లు మూసుకొని ఎక్కినట్లే క్కి పోయారు మిత్రబృందం.

మృత్యుంజయం పర్రు "తుప్ప"లకు తగు ల్కొని పావలాకాసంత మేర చిరిగిపో ంది. సూర్యం వల్లని పులెన్‌ప్యాంటు మీద ల్లని కొబ్బరి ముక్కలాంటిచొక్కా వేసుకున్నాడు పులెన్‌ప్యాంటు నిండా 'పూచికలు' గుచ్చుకుని నల్లులు పొడిచినట్లు పొడుస్తున్నాయి. పూచికలు తీసుకొంధుకు విఫల ప్రయత్నం చేస్తూ -

"ఒరే! శాస్త్రి? మనం చాలా ఎత్తుకి ఎక్కేసేంరా!! అసలు మనవాళ్ళ తోట ఏదీ?" అన్నాడు మధ్య మధ్య ఆశగా క్రిందికిచూస్తూ సూర్యం....చుట్టూరా ముళ్ళకంచెలు,తుప్పలూ తప్ప మరే మార్గ లేదు.

"రేయ్! సూరి! యెటుచూసినా దండకారణ్యం లాగుందిరోయ్! అసలు ఉండాకటి రైలుపట్టాలు, మన బస్సులూ, తోటా..."

అప్పటికే చెమటపోసి నళిని చొక్కా వొంటిని అతుక్కుపోయింది. చంకనున్న "కేమెరా" బరువుగా తోచి, అవతల తీసి పారేద్దామా అని కూడా అనిపిస్తోంది. క్రిందికి వెండికత్తులు దూసినట్లు మెరుస్తున్న యెండలో పల్చని ఆడవులకేసి చూసేసరకి నళిని ముక్కుమీద కొత్త చమటపోసి వెన్నపూస జారినట్లయింది.

మృత్యుంజయం, రామానుజం మిగతా ముగ్గురుకన్నా ముందుగా వెళ్లిపోయారు.

"ఒరేయ్! దిగిపోదాముకా" అన్నాడు రామానుజం.

మృత్యుంజయం ఒగరుస్తున్నాడు. ఊపిరి పీల్చుకుని, నాలిక తడుపుకుని - "యింపాజిబుల్" అన్నాడు.

రామానుజానికి వెనుదిరిగి చూసేసరికి పూర్తిగా అవగాహన అయింది మృత్యుంజయం మాట. క్రిందికి చూస్తే కళ్ళు తిరుగుతున్నాయి. నిటారుగా వున్న కొండను ఎక్కి వచ్చేసినట్లుంది. "హే భగవాన్" ఆకాశంలోకి చూశాడు సూర్యం.

దట్టంగా, నీలంగా. నిర్మలంగా, ఎండలో తళ తళ మెరుస్తూవుంది నింగి .... అక్కడక్కడా దూదిపింజెల్లాంటి మేఘాలు .... సరససల్లాపాలు ఆడుకుంటున్నాయి. కృష్ణపక్షులు గిరకీలు కొడుతూ కాస్సేపూ. నిశ్చింతగా, నిమ్మళంగా ఎగురుతూ కాస్సేపు .... ఉండీ ఉండీ "కృష్ణా" అని అరుస్తున్నాయి.

"ఒరేయ్! వాళ్లొస్తున్నారేమో చూడు." అడుగుతీసి మరో అడుగువేస్తే క్రిందికి ఎక్కడికో, లోయలోకో అఖాతంలోకో జారిపోతా



నేమో నన్నంత భయంతో అడిగాడు రామానుజం మృత్యుంజయాన్ని.

"ఒరేయ్ ! అంతా పచ్చబారిపోతోందిరా?" మృత్యుంజయం చతికిలబడ్డాడు.

వీళ్లిద్దరూ వున్న కొండచరియ క్రిందనుంచి సూర్యం కేక—"వొరేయ్ ! హో హో !"

"రాండోయ్ !" ఎంతో బలవంతాన కేక వేయగలిగాడు మృత్యుంజయం.

రామానుజం తన చేతి రుమాలు తీసి సూర్యం కంఠస్వరం వచ్చిన దిక్కుకేసి చెయ్యి జాపి వూపాడు.

"ఎక్కడార్రి వెధవా!" శాస్త్రి కేక.

"చచ్చావోర్రియ్ !" నళిని గావుకేక. మీదికి ఎక్కుతున్నవాడల్లా శాస్త్రి కొయ్యబారి విన్నాడు ఆ కేకను. క్షణకాలం చల్లబడింది శరీరం .... మళ్ళీ కాగిపోసాగింది. గుండె దడ చెవుల్లోకి వినిపించిందికూడా.

నళిని కాలు గుండ్రని రాతిమీద పడి జారింది. దాంతో ప్రాణాలు జల్లుమన్నాయి. గట్టిగా చేతికి చిక్కిన మునిగోరింట దుబ్బును పట్టేసుకుని గావుకేక వేశాడు. సూర్యం తెగించి, వాడికి చెయ్యిచ్చి, "పోనీ, బూట్లు జారుతున్నాయేమో విప్పేద్దామా ?" అన్నాడు. ఎట్టకేలకు శాస్త్రికి కరచలనాలు వచ్చాయి.

యింకేం యిప్పడం ? .... నా బొంద నా బూట్లు చూడండి ....! శాస్త్రి చతికిలబడి కాలు ఎత్తేడు. అడుగుమడమలు, మీదిబూటు విడి విడిగా వూడిపోయాయి.

"వెధవా ! మృత్యువూ ? ఎక్కడోర్రియ్ ?" ఒక్క వున్మత్తపు కేక వేశాడు సూర్యం.

"యిదుగో యీ రుమాలు........" ఎక్కణ్ణుంచో కేక, గాలిలో మరోవేపు వెళ్ళిపోతోంది శబ్దం., ఒక రాయి కూడా విసిరాడు మీద నుంచి తాము వున్నదిక్కు తెలిపేందుకు రామానుజం. ఎటు చూసినా పొదలూ. తుప్పలూ, ముళ్ళూ మునిగోరింట చెట్లూ, కనీసం నేలను తడి కూడా లేదు. గులకా, కంకరా, ముళ్ళూ పర్చి పోసినట్లుంటి కొండ. అక్కడక్కడా కలిసి, జట్టుగా, నాలుగైదు అడుగుల ఎత్తు ముళ్ళ చెట్లు తెల్లని దమ్మిడీలంతేసి పూలు పూస్తూ వున్నాయి వాటి అందం కూడా అడుగంటి పోయింది.

"దిగండిరా!" నళిని క్రిందగా వున్న ఓ చోటు నుంచి కేక.

"చస్తే దిగలేం!........ మీరే పైకి రండి.... యిదుగో మా రుమాలు!!" యీ ముళ్ళతుప్ప మీద పారేస్తాం.... అదే మీకు గుర్తు. "మీద నుంచి ఏదో నూతిలో దాక్కొని అరుస్తున్నట్లు వాళ్ళ కేక. ఆకాశంలోకే చూస్తూ రామానుజం వేశాడది.

"సరే! కర్మ! పదండి ఎక్కుదాం" వెనక్కి తిరిగి చూడగల ధైర్యం ఒక్కడికి లేదు. చెయ్యి వేస్తే ముళ్ళు గుచ్చుకుంటున్నాయి. అడుగు తీస్తే అడుగు వేసేందుకూ, వేస్తే తీసేందుకూ భయం.

"వెధవని! క్రిందనే హాయిగా "కట్ జోకర్" ఆడుకోక ..."అని తిట్టుకుంటూ, చేతులసాయంతోనూ, మునిగోరింట తుప్పల సాయంతోనూ పైకెగ బ్రాకాడు శాస్త్రి........

నళిని చేతులు విచ్చిన దానిమ్మ పళ్ళల్లా వున్నాయి. నెత్తురు చిమ్మింది. మొహం తరిగిన కందగడ్డలా ఐపోయింది.

"ఛా! ఛా! వర్జ్యంవుందిరా, అని గోలెడుతూ వున్నా, తొలి బస్సులోనే యెక్కాలీఅన్నాడు మృత్యువుగాడు. లేకపోతే యీ పాటికి యించక్కా తొలి బంతిని భోజనమే అయిపోను...." అమ్మాయిలతో క్యారంసు ఆడే చాన్సుకూడా దొరికేది "పరిస్థితులను మరచిపోయి, "ఎస్కేపిజం" సాయంతో పైకెక్కిపోవాలని ప్రయత్నం చేస్తున్నాడు శాస్త్రి.

"దాహం" అనబోయాడు సూర్యం! కాని గుటక మింగేశాడు. "దారుణం" అన్నాడు కసిగా.

ఎట్టకేలకు పైన వాళ్ళు విసిరిన పాకెట్ రుమాలు వేగుచుక్కలా కాపాడింది, ముగ్గురూ మిగిలిన యిద్దర్నీ చేరుకున్నారు.

"కీచురాళ్ళే నా లేవురా" అన్నాడు చతికిలబడుతూ శాస్త్రి – మృత్యుంజయాన్ని నమిలి మింగేస్తున్నట్లు చూసి.

"ఔను....లేవు.... నన్నేం చేయమంటావురా?" అన్నాడు మృత్యుంజయం ఏడుపు మొహంపెట్టి.

"చావమంటాను–" అన్నాడు కసిగా సూర్యం. "వెధవది కళ్లు తిరుగుతున్నాయి. లేకపోతే దూకి వచ్చును గానీ...." అని రామానుజం లేచి మిగతా ముగ్గురి దగ్గరికి వచ్చి కూచున్నాడు. సూర్యం లేచి వులెన్ ప్యాంటు విప్పి ముళ్ళ పూతికలు దులుపుకుంటున్నాడు. వాడి అవస్థకి అందరూ, అంతటి దీనావస్థలోనూ నవ్వేశారు.

ఒరేయ్! దిలగగమా?" అడిగేశాడు నళిని. ఆ ప్రశ్ననుంచి తప్పించుకుందామనే మృత్యంజయం ఆకాశంలోని మేఘాల అంచులు పచ్చబారి పోతూవున్నా తదేకంగా చూస్తున్నాడు. అందుకే రామానుజంతెగిపోయిన చెప్పుల కేసి ఆశగా చూస్తున్నాడు, నళిని ప్రశ్నతో అందరి గుండెలు జల్లుమన్నాయి.

"నాకేసి ఆట్లా గుడ్లురుముతారేం ? మాలతిని ప్రేమించడం నిజమైతే ఆ కొండ ఎక్కరా! అన్నాను. అంతేగా .... నేను మాత్రం ఎక్కలేదూ ?" మృత్యుంజయం తనకేసి శత్రువుని చూసినట్లు చూసిన సూర్యాన్ని గుడ్లురిమి చూశాడు.

"అది సరేవోయ్ ! దిగడం ఎలాగ ? నాలిక పిడచకట్టుకు పోతోంది....బ్రతకడం ఎలాగో అని" శాస్త్రి ఓదార్చబోయాడు మృత్యుంజయాన్ని.

"మెట్లు కట్టించమన్నావా ?" నవ్వేడు రామానుజం, అది నిజం నవ్వుకాదు. మొహం రుమాలుతో తుడుచుకోబోతే దాన్నిండా పూచికలున్నాయి. ఆ ప్రయత్నం మానేసి, "అది కాదు .... ఎవరో ఒకరు దిగే వుపాయం చూడండి" అన్నాడు నళిని.

దూరంగా....దూరంగా. లోతుగా వుంది భూమి. మేఘాలు తేలిగ్గా తీక్షణమైన ఎండలో దొర్లుకుపోతున్నాయి. అటు ఆకాశమూ దూరమే, యిటు భూమీ దూరమే! ప్రకృతి రమణీయకతా .... అడ్వెంచర్, యిదేం అనిపించడంలేదు. ఎండ! అప్పుడప్పుడు ఎండలోనే రంగులు! పసుపూ, నీలం! గొంతుకను గురగురలాడించే దాహం ....

"ఆఁ .... యింతకూ మన చావు యిక్కడ రాసి వుందేమోరా!" నవ్వకూడదు అనుకుంటూనే అనేశాడు శాస్త్రి బెలపడిపోయి.

"అయ్యో! నేను నా ఫస్టుసెంచరీ కొట్టింది నిన్ననే! .... రేపు పత్రికలో ఫొటో వేస్తారు కూడాను" నవ్వురా లేదు రామానుజానికి. నిజంగా తన ఏకైక ఆశ ఆశయం తీరకండానే "కొండమీదనే చావు" .... అని కూడా అనిపించిందనికి.

మామయ్య ఎన్నోసార్లు చెప్పాడు—
"ఒరేయ్ ! క్రిందా మీదా చూడకుండా ఏ పనీ చేయకు.... నువ్వు దుడుకు వెధవ్వికూడాను.... మా లక్ష్మి నీ మీదే ఆశలుపెట్టుకుంది.–" అన్న మామయ్య మాటలు జ్ఞాపకం వచ్చేయి శాస్త్రికి.

దుడుకుతనం అంటే పిక్‌నిక్‌కనీ, వనభోజనానికనీ వచ్చి, నీరూ జాడీ; దారీ తెన్నూ లేని కొండగుట్టలు ఎక్కడం దిగడం అన్నమాట తెలివచ్చింది శాస్త్రికి. యీ సారి యింటికెడితే.... యిన్నాళ్ళూ వొద్దన్నాను గానీ లక్ష్మినే పెళ్లాడేస్తాని ...."అనుకున్నాడు మనసులో.

మోచేతులవరకూ గీరుకుపోయి నెత్తురు చిమ్మింది సూర్యానికి.

"యింతకీ మాలతికి కనీసం నువ్వు ప్రేమను తెలియబరిచేవురా ?"— ధర్మ సందేహం వచ్చింది నళినికి.

"ఏదో ఏడిశాను ! తెలియబరిసే యిలా ఏడవడమెందుకు ? చచ్చినా– కనీసం ఏడుస్తుందనే ఆశేనా వుండేది." ఏడుపు మొహం పెట్టాడు సూర్యం.

అయ్యో! మా అమ్మ నేను లెక్చరర్‌ని అవుతాననుకుంది. గాని యీ కొండ దిగకుండా .... దిగుతూ ఏకాలో, చెయ్యో విరిగిపోతే ?" భయంతో తన కుడిచేయి ఎడంచేత్తో పట్టుకొని, అంతలో దాన్ని గుండెలమీద పెట్టుకుని—

"ఒరేయ్! ఒకవేళ చదువుకున్నవాడికి కుడిచెయ్యి విరిగిపోతే, యిక వాడి బతుకూ, చదువూ అంతా బూడిదలో పోసిన పన్నీరేగా" అన్నాడు రామానుజం.

"విరగలేదురా" అని వాణ్ణి వోదార్చే ఓపిక ఎవరికీ లేకపోయింది.

మూడు సిగరెట్టు కాల్చాడు. నళిని పాకెట్ రుమాలు అంచు గోళ్ళతో చీల్చి, పేని తాడు చేసి, వ్రేలికి చుట్టుకున్నాడు సూర్యం సిగరెట్టు కాల్చిన తర్వాత చేతో పారేసిన పీకలను నలుపుతూ, కళ్ళు మూసుకుని, తను పెద్దవాడవటం....కారు కొనుక్కొని, సొంతంగా డ్రైవ్ చేసుకోడం, యివన్నీ జరుగునా! అని తలపోస్తున్నాడు మృత్యుంజయం.

"ఒరేయ్!" అరిచాడు శాస్త్రి—మృత్యుంజయం కేసి తిరిగి - "నీదేరా యీ బాధ్యత! ఫూల్!! మొదట కూల్ డ్రింకు తెచ్చియ్యి! అర్జెంట్" శాసించాడు శాస్త్రి. మళ్ళీ అంతలోనే తన ఆవేశానికి సిగ్గుపడి నవ్వి...అంతలో తేరుకున్న వాడిలా "సారీ" అన్నాడు శాస్త్రి.

"రండి.... దిగిపోదాం........" అంటూ నాలుగడుగులు వేసి, క్రిందికి చూసి, అమ్మ బాబోయ్! లోయ!? అఖాతం! "అంటూ వెనుదిరిగి—"నేను యిక్కడే మఠం వేసుకు ఛస్తాను" అని కూచుండి పోయాడు శాస్త్రి. "వాడికి పిచ్చెత్తలేదుకదా" అని తతిమ్మావాళ్ళ గుండెలు పీచుపీచు మన్నాయి.

శాస్త్రిది కొంచెం పిరికి గుండె....నలుగురూ నాలుగూ అని పురెక్కిస్తే వచ్చాడు తప్ప, అసలు మేడమీద నుంచి క్రిందికి చూస్తేనే కళ్ళు తిరుగుతాయట. కొండెక్కి నిజంగానే బెంబేలు పడిపోయాడు.

మృత్యుంజయం లేచి, నలు దిశలా చూశాడు. దగ్గర్లోనే చిగురు, ఆకూ లేకపోయినా, పచ్చి బలుసు కాయలంతేసి, చిన్న కాయలున్న ఎండు చెట్టు చిన్న చిన్నవి అగుపించాయి. గబగబావెళ్ళి అవి కోసుకు వచ్చాడు. "యివి తిందాం....దాహం తీరుతుందేమో?"నన్నాడు

"అది విషం! తింటే ఛస్తాం ...." నళిని వారించాడు.

"ఏమో! అయినా అవ్వొచ్చును" మిగతా వాళ్లు కూడా ఒప్పుకున్నారు.

ఇంతలో రామానుజం జేబులోనుంచి పర్సు తీసి, "దొరికిందిరా అయిడియా" అన్నాడు.

"ఏమిటి?" అంతా ఆశగా చూశారు.

"అర్ధరూపాయి కాసుతీసి—హెడ్డూ, టేయిలూ చూద్దాం .... కాలు, చెయ్యీ విరగదన్న మాట!"

"నీ మొహం! కొంపదీసి "తోక" పడితే? యిక్కడ ఎలా ఛస్తాంరా?" విరగబడి నవ్వారు అంతా. బుర్ర గోక్కున్నాడు రామానుజం.

శాస్త్రి ఆకాశం కేసి — గిరికీలు కొడుతున్న గద్దను చూశాడు. అది ఖగేంద్రమైవచ్చి "వత్సా" అంటూ వాలి. తమను కళింకోట తోటలో జలజ, వనజ, శశిరేఖ, మేరీ అనే అమ్మాయిల సమీపాన కాఫీ, సిగరెట్, పేకా అనే జీవితార్థాల మధ్య జననం, భోజనం అనే అవధుల్లో పడేస్తుందేమోనని ఆశగా, చాలా సేపు చూశాడు. చివరికి నిట్టూర్చి! ....

"ఒరే సూరీ? యిది కొండ కదా? దేవుడెంటూ గ్రా .... ఆఖరికీ ఓ మరిడెమ్మో, ఓ శంకాళమ్మో వుండి తీరుతుంది. వెతకరా!" అన్నాడు.

ఆపద్బాంధవుడు వస్తానని టెలిగ్రాం వచ్చినంత ఆనందమయింది సూర్యానికి. కాదు!

"వెధవలు .... సైన్సు చదువుకుంటు న్నారు. ఛీ! ఏమిటోయ్! మీరూ మీ పుణ్య నక్షత్రకాలూనూ. ముందు దాహంతో ఛస్తు న్నాం ....! యివి ఏదైతేనేం? బలుసు పళ్లు లా వున్నాయీ, బచ్చలికాయల్లాగున్నాయీ అవి పోతే క్లోరోఫిల్ వుంది కదా! ముందు యివి తిందాం ...." అన్నాడు మృత్యుం జయం.

మృత్యుంజయం వాళ్ళ తాత తండ్రి బ్రహ్మ సమాజీకుడుట. ఆనక వాళ్ళ తాత పరమ నాస్తికుడట. వాళ్ళ తాతయ్య యింట్లో వున్న దేవుడు "బొట్టూ," దేవుడి బొమ్మలతో సహా తీసేయించాడని చెప్పుకుంటారు! మృత్యుం జయం-వాళ్ళ తాతను మాత్రం చూశాడు—ఆయన పీకి పారేయించిన దేవుణ్ణి చూడలేదు. ఆ తరువాత వాళ్ళ నాన్న హయాంలో గుమ్మాలు వుంటే, వాళ్ళ అమ్మ రహస్యంగా వాటికి పసుపూ కుంకుమా పెట్టేస్తుందని భయం వేసి అసలు గుమ్మాలు లేని బోసి ద్వార బంధాలతో యిల్లు కట్టించాడు. అదీ సంగతి. అంతే మృత్యుంజయం జన్మత, నాస్తికుడే! అది వాళ్ళకూ్కడా చాలాసార్లు చెప్పాడుట.

"నువ్వు తిను! .... మాకు నమ్మకంలేదు. మొన్ననే పేపర్లో చదివేం .... తమలపాకు తిని ఒక వృద్ధుడు చచ్చినట్టు .... మేం... దాహం తీరకపోతేం సరికదా! .... సిగరెట్టు ముక్క కూడ కాల్చలేం .... మొదలు దేవుణ్ణి వెతకాలి!" స్పష్టంగా చెప్పారు.

సూర్యం సిగరెట్టు పెట్టెను రెండు సార్లు తనివిగా చూసి జేబులో పెట్టేసుకున్నాడు కూడాను! శాస్త్రికి ఆకాశంకేసి మెడా; నేలకు చూపులూ!

అయినా అది యీ పంచపాండవులకు బుష పర్వతాగ్రంలా అగుపిస్తోంది. గాని గొర్రెలు, మేకలు కూడా ఎక్కవీ గుట్ట ....ఆ కొండ మీదవంతా పదిగజాల మేర లేదు—పిళ్ళు నిలబడ్డ జాగా బాగా నిటారుగావుంది!

"దేవుడూ, దెయ్యం! .... ఛీ! చదువు పాడైపోయింది కాదు! .... ఏడవండి!" మృత్యుంజయ వచ్చి బలుసుకాయలు గుప్పెడుతీసి, తినబోయి అంతలో ఆగిపోయాడు. "ఏమో కళ్లు తిరిగితే, కాళ్లు తూగితే" అని భయం వేసింది.

శాస్త్రి నవ్వాడు. "ఆహా! మృత్యుంజయుడా! ఏం ధైర్యంరా? యమ ధర్మరాజుని ప్రార్థించు .... లేదా శంకరుణ్ణి తల్చుకోరా!" అన్నాడు.

ఓ! నాతినీలాగ "డీహైడ్రేటెడ్ బుర్ర" కాదు? ఛస్తే రాళ్లమా, రప్పలమా తల్చు కోను .... దేవుడేమిట్రా మీ పిచ్చిగాని?"

వాళ్ల తాతయ్య పోలిలట మృత్యుంజయానివి. వాళ్ళ చెల్లెలు గాజులు వేసుకోదుట బొట్టు కూడా పెట్టుకోదుట. ఆస్తికత అంటే అంత భయంట! అందుకే మృత్యుంజయానికి కొంచెం గర్వం కూడాను.

"దొరికిందిరా రహస్యం! మనం వస్తూ కూడా యీనాస్తికుణ్ణి తీసుకొచ్చాం! .... అదీ సంగతి - "శాస్త్రికి క్రిందికి మెట్లు కట్టించినంత ధైర్యం వచ్చేస్తున్నది, తతిమ్మా ముగ్గురూ కూడా పులిక్కిపడ్డారు.

"ఎవర్రా? యీ కొత్తమనిషి ....?" అన్నట్లు వింతగా చూశారు మృత్యుంజయాన్ని! అదివరకే ఆశ నిరాశచేసుకుని ఎలా దిగడమా? కాలో చెయ్యో విరిగితే బ్రతుకునెలా వెళ్ళబుచ్చుకోడమా అని దిగాలు పడిపోయిన రామానుజం గొంతుఎండి దాహం విపరీతమైపోయి, మృత్యుంజయం అనే నాస్తికుడు కూడా వుండటం వల్లనే యిదంతా సంభవిస్తున్నది అనే నమ్మకం కూడా కలిగింది.

సూర్యానికి అమ్మమ్మ చెప్పిన ఒక కథ కూడా జ్ఞాపకం వచ్చింది.

అనగనగా భద్రాచలం వెళ్ళే పడవలో నాస్తికుడు. అయితే పడవ నది మధ్యలో ఒక వేపు మునిగి పోతూ వుంటేగానీ అందులో ఒక నాస్తికుడున్న వైనం ఎవరూ చూడలేదట. వెంటనే పడవవాడు—పాపం బరువు ఎక్కువైపోయిందనీ, నాస్తికుతెవరో వున్నారనీ, వాణ్ణి క్రిందికి నెట్టేయమనీ చెప్పేడుట- ఆ కథలోని నిజం యివాళ సూర్యానికి తోచింది. ఐతే చూస్తూ చూస్తూ— నిండు ప్రాణాన్ని, మంచి స్నేహితుడూ అయిన మృత్యుంజయాన్ని తోసేయడం ఎలాగ? హత్య చేయడం ఎందుకని మృత్యుంజయాన్ని నయాన మనస్సు మార్చాలని నిర్ణయించుకున్నాడు సూర్యం.

"ఛా! అదేమిటా? మృత్యూ! ...దేవుడు లేడంటం, మరీ చంటిపిల్లాడిలాగ?" అన్నాడు.


ఇంతలో, "ఒరేయ్! నాయనోయ్! వాలిక లోపలికి పీకుతోందిరా" అన్నాడు నళిని.

"ఏడుకొండలవాణ్ణి అడగరా"—కొంటరి వాడైపోయిన మృత్యుంజయం మొండి ధైర్యం వహించాడు. ఎవరమీద భారం వెయ్యగలడు? అందుకే వెటకారం చేశాడు నళినిని

"సోర్యుయ్! నీలాంటి అప్రాచ్యుడు లేకపోతే యీ బాధే రాకపోను .... ముందు మువ్వు లెంపలేసుకుని, దేవుణ్ణి తల్చుకో.... అంతా కొంపకి చేరుకుంటాం .... ఆనక మీ బాబు నడిగి నీ యిష్టం వచ్చిన ప్రాయశ్చిత్తం చేసుకో" శాస్త్రి ఉగ్రుడై పోయాడు.

నెత్తిన ఎండ నిప్పులు చెరుగుతున్నది. చుట్టూరా ఆకాశం. ఒకటే ఆకాశం! నేలమీద మొకలు నిండుకుంటాయన్న భయం వేసింది అందరికీ. అదే కోపంకూడాను.

"వుండండిరా!" రామానుజం ఒక వుపాయం చెప్పేవాడిలా చెయ్యి విపిరాడు.




ఈ లోగా మృత్యుంజయం తెగించి నాలుగు పచ్చి కసురు కాయలు మొదట ముని పంట కొరికి, ఆనక నములుతూ అతనికేసి ఆశగా చూశాడు.

"మనం, యీ రెండో వేపు నుంచి దిగుదాం, అటు యేదో పూరూ నాడో వుంటుందేమో! ఆ తర్వాత బ్రతికుంటే బలుసాకు"....అంటూ కొండ ఎక్కిన వేపుగాక రెండో వేపు చూపించాడు రామానుజం.

"ఔను రోయ్!"అన్నాడు గడ్డి బలుసుపళ్ళు కసకసా తింటూ మిగతావాళ్ళకు అందించాడు

"ఛీ! నోర్ముయ్! నీ నుంచే మాకు చావు. అసలీపాటికి హాయిగా గ్రేప్ జ్యూస్, పులిహోర బర్ఫీ.... అదీ గాక...."

"ఒరేయ్! నీకు దండం....!! అవేవీ చెప్పకు నాకు ప్రాణాలుపోతున్నాయి" గడియారంలో పన్నెండు గంటలు చూస్తూ ఏడుపు మొహం పెట్టేడు శాస్త్రి.

ముందా గడియారం తీసి జేబులో పెట్టుకో అది మరీ బెదిరిస్తోంది— "అని సూర్యభగవానుడికి దండంపెట్టి-" చల్లగా చూడు బాబూ!" అన్నాడు రామానుజం.

నళిని పర్సు తీశాడు. అందులో ఒక చెంపను అందాల తార నరసమ్మ బొమ్మ వుంది. దాన్ని తీసి మృత్యుంజయం మీద విసిరేశాడు.

"అయితే మీకు పళ్ళు వొద్దన్నమాట!" మృత్యుంజయం నాలిక చిమచిమలాడుతోంది. అందుకనే ఆ పళ్ళు, మిగతా వాళ్ళను కూఢా ఆత్మ ధైర్యం చిక్కబట్టు కుందికిగాను తిన మంటున్నాడు.

నళిని పర్సులో రెండో చెంపను-పదుకొండల వెంకట్రమణుని బొమ్మ అభయ హస్తం ముద్రతో సహా వుంది.

"దీనికి దణ్ణం పెట్టు—హాయిగా దిగిపోతాం ఆ పళ్ళు కూడా తింటాం! కావాలంటే నీ "శశిరేఖ" కూ నీకూ మధ్య ప్రేమలేఖల రవాణా కూడా వుచితంగా చేస్తాం" నళిని ప్రాధేయపడుతూ చెప్పాడు. వాణ్ణి లొంగదీసుకోవాలి గదా మరి.

రెండు క్షణాలు ఆశగా చూసి— "వుహూ" అన్నాడు మృత్యుంజయం తల అడ్డంగా వూపాడు వంశ పారంపర్యంగా వస్తున్న ప్రత్యేకతని వొదులుకోడం యిష్టంలేక.

"సరే! నీ కర్మ!"

అందరూ నళిని పర్సులోదొరికిన ఆపద్బాంధవుడికి మొక్కేరు. శాస్త్రి పదుకొండలవాడి బొమ్మను ముద్దెట్టుకున్నాడు కూడాను. "బాబ్బాబూ! యీ నాస్తికుణ్ణి క్షమించు మమ్మల్ని తోటలోకి రాపోతే పోయ్.... భూమ్మీదికి కాలూ, చెయ్యీ వుంచి దించు అదే పదివేలు...." అని లెంపలు కూడా వేసుకున్నాడు! "ఇది నీ వంతు" అని నళినినీ, మృత్యుంజయాన్నీ చూసి, మరోసారి లెంపలు వేసుకున్నాడు.

"అమాయకులు! పిరికిపందలు!" కళ్ళవెంట నీళ్ళొక్కటే తక్కువ మృతుంజయానికి పీళ్ళని వుడికించాలని, మరో గుప్పెడు పిచ్చి బలుసు పళ్ళు కసిగా తినేశాడు!

నిజానికి, రెండో వేపు— నీళ్ళు ఎక్కిన వేపున్నంత నిటారుగానూ, జారుడుగానూ లేదు అటునించి దిగాలని నిశ్చయించుకున్నారు. చివరికి.

'మా అమ్మ మంచిది, ఆవిడ యెన్నడూ ప పాపంచేసి యెరుగదు'. రామానుజం దిగడానికి ఉద్యుక్తుడయ్యాడు.

"మా లక్ష్మి, నన్ను నిజంగా ప్రేమిస్తోంది. పోనీ కాస్త నలుపు....ఐతేనేం. దాన్నే చేసుకుంటాను.... దాని పుణ్యమా అని దిగుతే చాలు." నిజంగానే అనుకున్నాడు శాస్త్రి కణతలు పట్టుకుంటూ.

"క్రిందికి దిగేవో మాలతికి ఎలాగేనా నా ఎడ్వంచర్ తెలుస్తుంది. ఆనక కావాలంటే తిరుపతికి వెళ్లి .... "తలనీలాలు యివ్వగలగడం. ముఖ్యంగా వుంగరాల క్రాపున్న సూర్యానికీ మనస్కరించలేదు. గనక .... ఇందుకని మొక్కుబడిని అర్ధోక్తిలో నిలిపి వేశాడు. పూతికల మయం అయిపోయిన ఫ్లెన్ ప్యాంట్ భుజాన వేసుకున్నాడు! మరోసారి దేవుణ్ణి తల్చుకున్నాడు.

"కావాలంటే భగవంతుడా! మరియమ్మను యేడిపించడం మానేస్తాం .... జలజను. నిజం ప్రేమలో ప్రేమిస్తా .... అబద్ధం ప్రేమ లేఖలు రాయను .... "యిలా ఓ జాబితా తల్చుకుని లెంపలు వేసుతున్నాడు నళిని —

"కొంపదీసి యివి విషంగల పసరుకాయలు గాబోలు .... వెధవ పసరు ... నాలిక చిమచిమలాడుతోంది.... ఏం చేయను ? .... యేదో అవుతుంది. మా తాతయ్య పేరు నాది. ఆయన యెవ్వరినీ లక్ష్యం చేసేవాడుకాదుట. నేనూ చెయ్యను. అందరికన్నా ముందే దిగుతా...." ననుకుని మృత్యుంజయం తెగించి ముందు బయలు దేరాడు.

తతమ్మా నలుగులూ కూడా దిగడాని కుద్యమించారు. తిరిగిన దగ్గరే తిరుగుతున్నారు.

"ఒరేయ్! పాములుంటాయా?" భయంగా డేకుతూ, దిగుతూ, ప్రక్కనున్న చీపురు మొక్కల దుబ్బులోకి చూస్తూ శాస్త్రి ప్రశ్న. మృత్యుంజయం బూట్లు తీసి క్రిందికి విసిరేశాడు. మనిషి చిరాకు- దుఃఖం భరించలేక అలా చేసేడని గ్రహించని శాస్త్రి, అది పొగరనుకొని "ఒరేయ్ వాడు యింకా పొగరుగా వున్నాడురా ?" అన్నాడు.

అందుకు సమాధానంగా పది గజాల క్రిందికి నెమ్మదిగా డేకుతూ ఒక్కొక్క అంగుళమే దిగుతున్న నళిని...." కాదురా! వాడికి దేవుడు కనిపిస్తున్నాడా్రి...." అని నవ్వేశాడు.

అంతలో వాడి ఎడం కాలు గులకరాయి మీద పడి వెళ్ళకితలా, జర్రున జారిపోయాడు. శాస్త్రి గుండెలు ఆగిపోయినంత పనైంది, అటు రామానుజం "అమ్మో" అని కేక, యిటు సూర్యం నోట మాటరాక గ్రుడ్లప్పగించాడు.

జారిపోతున్న నళిని మాత్రం రోమరోమాలలోనూ దైవాన్నే—ఒక పేరు, రూపంకూడా ఊహించుకోలేనంత వేగంగా, అనిర్వచనీయంగా తలపోశాడు. అణువణువునా దేవుడా అన్నది వాడి అంచనా.

మృత్యుంజయం పూతిక మొక్కల దుబ్బుని పట్టుకుని కూచున్నాడు కనుక నళిని కడ్డు పడ్డాడు. నళిని జారి మృత్యుంజయాన్ని పట్టుకోగలగడంతో "అమ్మయ్య" అన్నాడు మృత్యుంజయం. "బ్రతికాంరా" అనుకున్నా రంతా.

రివ్వున మండుటెండతో గాలి వీచింది. అంతే .... మళ్ళీ ఆకు అల్లాడలేదు.

"భగవంతుడా ! " అన్నాడు నళిని గట్టిగా మృత్యుంజయాన్ని పట్టుకొని.

"నాకు నాలిక లోపలికి పీకుతోందిరా ....

గుంటబలుసు పళ్ళు తిన్నాను కదూ . కళ్ళు తిరుగుతున్నాయి." జాలిగా, దీనంగా మిత్రుణ్ణి దగ్గరగా పొదువుకుని చెప్పాడు మృత్యుంజయం.

"ఎంతపని చేశావురా!...." అన్నాడు నళిని కాస్త తేరుకుని,—నెత్తురు చిమ్ముతున్న తన చేతులు చూసుకుంటూ - "దేవుడా! మా మృత్యువుగాణ్ణి స్పృహ తప్పిపోకుండా కాపాడు. నాకు అదే చాలు" అని మనసారా ప్రార్థించి, రెండు క్షణాల్లో "మరే ఫర్వా లేదులేరా....నీదంతా భ్రమ" అంటూ పైకి చూశాడు. మిగిలిన ముగ్గురూ ...ణ మొక గండంగా దిగుతున్నారు.

అసలు వాళ్ళలో అస్థిమితం ఎక్కువైందే తప్ప గుట్ట మరీ ప్రమాదమైంది కాదు.

"ఒరే! మృత్యువూ! నీ నాస్తికత మా దుంపలు తెంచిందిరా" అని శాస్త్రి నళినిని పరామర్శగా భుజంతడుతూ-"మా ప్రాణాలు జారిపోయాయనుకో" అన్నాడు.

"వాడి కళ్లు తిరుగుతున్నాయ్" నళిని ఆయాసంతో ఒగరుస్తూ అన్నాడు మృత్యుంజయాన్ని చూపించి.

"చచ్చేంరా దేవుడా!" ముగ్గురూ ఒక్కసారే అన్నారు.

"ఇలా కుడివైపు తిగుదాం ... నా కెందుకో యిటు గొర్రెలు, మేకులు ...దలుగా "మే మే" మంటూ వుంటాయని తోస్తోంది"— సూర్యం మృత్యుంజయాన్ని భయంగా చూస్తూ అన్నాడు. మృత్యుంజయానికి ఒక ప్రక్కన ఆత్మాభిమానం అహంకారం, మరో ప్రక్కని భయం.

వాడు దగ్గాడు.

మరి పదిగజాలు కుడివేపుకే దిగేసరికి మృత్యుంజయం వాంతి చేసుకున్నాడు.

"నే ఛస్తానురా" అన్నాడు కళబడి.

"ఛా! ఏం మాటలురా! దేవుడి ...యవుంటే ఐదుగురం యింటికి వెళ్దాం.... లేద ...యిక్కడే చద్దాం..." రామానుజం మృత్యుంజయాన్ని తన భుజం మీద వాడి (మృత్యుంజయానిది) చెయ్యివేసుకుని. ఎలాగో లేపి, న...ంచాలను కున్నాడు.


నళినికి ఒకసారి జర్రున జారి ప్రమాదం తప్పడంతో భయంపోయి ధైర్యం వచ్చింది. మృత్యుంజయం రెండో చెయ్యి ...సుకుని తన భుజంమీద వేసుకున్నాడు.

"మెల్లిగా దిగు-" అన్నాడు.

"ఒరే! శాస్త్రీ! సూరీ! మీ యి...హ దారి తియ్యండి మేం దొర్లిపోతే, వీ... అడ్డంగా కూలబడాలి తెలిసిందా?" అన్నాడు రామానుజం.

"జై! ఏడుకొండలవాడికి జై" ...రసంగానే అన్నారు. ఎందుకన్నారో....ఎవ...మన్నారో తెలీదు మనస్ఫూర్తిగా- మృత్యుంజయం తప్ప అందరూ అన్నారు.

మృత్యుంజయం మొహం తే...డు. మళ్ళీ అరగంటకు ఎలాగో కాస్త పచ్చ...చరియవున్న



రెండో గుట్టమీదకు మృత్యుంజయాన్ని సాయం పడుతూ చేరుకున్నారు.

"మేమే"మని మేకలు "హుర్రే....హుర్రే" మని గొల్లవాళ్ళ కేకలు. అదిలింపులు.

"హుర్రే! దేవుడున్నాడ్రోయ్!" అని కేక వేశాడు. శాస్త్రి కొండ నీటి పాయ ఒకటి పది అంగల ఎడంగా, నిర్మలంగా అమృత ఝురిలా పారుతున్నది.

నళిని పరుగెత్తుకెళ్ళి, దోపిలితో నీళ్ళు తెచ్చి, మొదట మృత్యుంజయం మొహంమీద కొట్టాడు. రామానుజం మృత్యుంజయాన్ని వొళ్ళో పడుకో బెట్టుకొని

"ఒరే! కాస్త నీడ వీడిమీద పడేలా చూడండిరా........ కాసిన్ని నీళ్ళు నా మొహాన కూడా కొట్టండి!! అన్నాడు నిబ్బరంగా చేతులు వెనక్కి వేసుకొని. మృత్యుంజయానికి స్పృహ రావడంకోసం- మిత్రులు నలుగురూ ఆశగా ఎదురు చూడసాగారు.

మృత్యుంజయం అనుమానమేఘాని పసరులో విష మెక్కడ ? కొంచెంసేపులోనే తెలివొచ్చింది

"ఒరేయ్! ఎక్కడ్రావున్నాం?" అన్నాడు లేవడానికి ప్రయత్నిస్తూ- నీరసంగా.

"దేవలోకంలో.... గంగాభవాని పాదాల దగ్గర...." శాస్త్రి చెప్పాడు, వాడికి తన చొక్కా విప్పి విసురుతూ.

"ఒక్క క్షణం!" అని, తిరిగి రామానుజం వొళ్ళోవాలిపోతూ, తాపీగా తన రెండు చేతులూ ఎత్తి, దండంపెట్టి కళ్ళుమూసుకున్నాడు మృత్యుంజయం; మరింత వాడి రొమ్ములలో తలదూర్చి.

మిత్రులు నలుగురూ అర్థం అయినట్లూ, అవనట్లూ కూడా మొహా మొహాలు చూసుకున్నారు.

"ఒరేయి మేడనుంచి తొంగిచూస్తే భయపడేవాణ్ణి- నాకు భయంపోయిందిరా." అంతలోనే వీలుచిక్కినట్టు శాస్త్రిపోయినభయాన్ని గురించి చెప్పుకున్నాడు సంతోషంగా.

"పోన్లే! మృత్యువుగాణ్ణి ప్రాణాల్తో క్రిందికి దింపేం.... అదే చాలు. లేకపోతే నాస్తికుడని క్రిందికినెట్టి చంపేశామని— మనల్ని కృష్ణ జన్మస్థానంలో పారేద్దురు" అన్నాడు రామానుజం నిశ్చింతగానవ్వి.

"దేవుడుండగా అదెలా సాధ్యంరా?" తృప్తిగా కళ్ళల్లోనే ఆనందం వెలిబుచ్చాడు నళిని.

'అఫ్ కోర్సు' మిత్రులు బలపరిచారు.

o . o o

మర్నాడు కొత్త బూట్లు కొనుక్కుని వస్తున్న మృత్యుంజయాన్ని, రామానుజం, సూర్యం, శాస్త్రి, నళినీ ఒక్కసారి కలుపుకుని

"మొత్తం మీద మా వొట్లో నిన్న మట్టి కొట్టావ్?.... నువ్వేమో కొత్త బూటు కొనుక్కున్నావ్"....అని, వీపు చరిచారు.

"ఔనుగాని! మృత్యువూ! నిన్న నువ్వెవరికిరా చేతులెత్తి నమస్కారంచేశావూ?" శాస్త్రి అనుమానం తీర్చుకుందికి అడిగేడు. బహుశా తనకే అయ్యుంటుందనుకున్నాడు రామానుజం.

"అదా? ఆ కొండమీద దేవుడికిరా?" సిగ్గుపడుతూ చెప్పాడు మృత్యుంజయం.

"ఒరేయ్! ఒరేయ్!!" వాళ్లు నలుగురూ ఆనందాతిరేకంతో వాడి ఒళ్లు హూనం అయ్యేలా బాదేసి కౌగిలించుకున్నారు. ★